**పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)**
**MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS**
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి,

శ్రీ చిన్న తాతయ్య ,

మిషన్ డైరెక్టర్, మెప్మా.

గుంటూరు.

*సర్క్యులర్ నెం.1480/ఒ.పి.యస్.యస్/విద్య/డి1/మెప్మా తేదీ.24 .11.2017*

విషయము: మెప్మా – ఎడ్యుకేషన్ – పురపాలక మరియు నగరపాలక పాఠశాలలలో గైర్హాజరగుచున్న విద్యార్థులను ఎడ్యుకేషన్ సి.ఆర్.పి.ల సహకారంతో క్రమానుగతంగా హాజరయ్యేలా చేయుటకు సంబంధించిన – మార్గదర్శకాలు జారీచేయుట – గురించి.

********

అయ్యా,

పథక సంచాలకులందరికీ తెలియచేయునది ఏమనగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏ ఇతర కార్పొరేట్ విద్యాసంస్థ లకు తీసిపోని విధంగా దేశంలోనే మొదటిసారి చేపట్టిన ఫౌండేషన్ కోర్సు ప్రతీ పేద విద్యార్థీ ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే సంకల్పంతో అన్ని పురపాలక మరియు నగర పాలక సంస్థలలో గల పాఠశాలలలో ప్రారంభించి దిగ్విజయంగా నడపబడుచున్నది. ఫౌండేషన్ కోర్సును దానియొక్క విశిష్టతను దానికి సంబంధించిన వివరాలను పేద విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు గత వేసవికాలంలో మన సంస్థకు సంబంధించిన ఎడ్యుకేషన్ సి.ఆర్.పి.లు మరియు అధికారులు సమావేశాలు ఏర్పాటుచేసి వారియొక్క (పిల్లలను) విద్యార్థులను పురపాలక మరియు నగర పాలకసంస్థల పాఠశాలలలో గణనీయంగా ప్రవేశాలు చేయించడం జరిగింది.

అందులో భాగంగా జరుగుతున్న ఈ విద్యా సంవత్సరంలో (2017-2018) పురపాలక మరియు నగర పాలక సంస్థల పాఠశాలలలో హాజరుశాతం తక్కువగా వుండుటను గమనించటం జరిగింది. దీనిని నివారించి హాజరు శాతాన్ని పెంచుటకు, గైర్హాజరు అవుచున్న విద్యార్థినీ విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి స్కూల్ కు క్రమంగా హాజరయ్యేలా చేయు పనిని మన మెప్మా ఎడ్యుకేషన్ సి.ఆర్.పి.లను ఉపయోగించి చేయవలసినదిగా గౌరవ ముఖ్య మంత్రివర్యులు 23-11-17 జరిగిన సమీక్షా సమావేశములో అదేశించియున్నారు. ఈ కార్యక్రమము తక్షణమే అమలు చేసేలా తగు చర్యలు తీసుకోగలరు. దీనికి సంబంధించి చేసే ఎడ్యుకేషన్ సి.ఆర్.పి.లు ఒక్కొక్క విద్యార్థి నెలకు కనీసం 20 రోజులకు తగ్గకుండా క్రమానుగతంగా హాజరయ్యేలా చేయాలి. అ వివరాలను సి.ఆర్.పి. లాగిన్ నందు పొందుపరచవలేను.

ఆ విధంగా 3 నెలల పాటు అంటే డిసెంబర్ 2017, జనవరి 2018 మరియు ఫిబ్రవరి 2018 మాసములలో హాజరయ్యే విధంగా చేస్తే ఒక్కొక్క విద్యార్థికి 3 నెలలకు గాను 300 రూపాయలు చెల్లించబడును. విద్యార్థి

క్రమానుగత హాజరునుసరించి సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇచ్చిన నివేదిక ఆధారంగా సి.ఆర్.పి.లకు చెల్లింపులు చేయవలెను. పనిచేసిన సి.ఆర్.పి. వివరములు మరియు ఎంతమంది విద్యార్థులను ఆ సి.ఆర్.పి. క్రమానుగాతంగా హాజరయ్యేలా చేశారో మరియు ఆ సి.ఆర్.పి.కి ఎంతమొత్తం రూపాయలు ఇవ్వవలసి వచ్చిందో మెప్మా ప్రధాన కార్యాలయమునకు తెలియచేయవలెను. హాజరు తక్కువగానున్న విద్యార్థుల వివరాలను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఫౌండేషన్ కోర్సు యు.ఎల్.బి. కోఆర్డినేటర్ ఆ పురపాలక సంఘంలోని మన సంస్థ సిబ్బందికి మరియు ఎడ్యుకేషన్ సి.ఆర్.పి.లకు అందచేసి వారి సహాయ సహకారాన్ని అందించేవిధంగా పురపాలకశాఖ ప్రధాన కార్యాలయమునుండి సూచనలు సదరు అధికారులకు వెళ్ళాయి.

గత వేసవికాలంలో పురపాలక పాఠశాలలలో ప్రవేశాలకు సంబంధించి సి.ఆర్.పి.లను ఉపయోగించటం జరిగింది. దీనికి సంబంధించి పనిచేసిన రోజున, రోజుకు రూ.175/- ఇవ్వవలెనని ఆదేశించటం జరిగింది. ఆ కాలంలో పనిచేసిన సి.ఆర్.పి.ల వివరములు మరియు ఎన్నిరోజులు పనిచేశారు ఎవరికి ఎంతమొత్తం ఇవ్వవలసి ఉన్నదో ఆ నివేదికను తక్షణమే ది.30.11.2017 వ తేదీ నాటికి మెప్మా ప్రధాన కార్యాలయమునకు పంపగలరు.

అంతేకాకుండా పథక సంచాలకులు గైర్హాజరయ్యే విద్యార్థుల హాజరుశాతం పెంచే క్రమంలో యు.ఎల్.బి.వారీగా యు.ఎల్.బి. TMC/TEల ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ సి.ఆర్.పి., ఫౌండేషన్ కోర్సు యు.ఎల్.బి. సమన్వయకర్తలతో ది.30.11.2017 సాయంత్రం 5గంటలకు సమావేశం ఏర్పాటుచేసుకుని కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవలెను. ఈ కార్యక్రమాన్ని జిల్లాస్థాయి సంస్థాగత నిపుణుల (IB) పర్యవేక్షణలో అన్ని యు.యల్.బి.లలో ది.01-12-2017 నుండి నాణ్యవంతంగా మరియు ప్రభావవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలి. ఈ కార్యక్రమముతో పాటు సార్వత్రిక విద్యావిధానంలో జరిగే (10వ తరగతి మరియు ఇంటర్) ప్రవేశము పొందిన సంఘ సభ్యులు పరీక్షకు తయారయ్యే క్రమములో సహాయ సహకారాలు అందించి వారు ఉత్తీర్ణులయ్యేలా చేయుటకు ఎడ్యుకేషన్ సి.ఆర్.పి.లను వినియోగించుకోవచ్చును.

24/11/17

మిషన్ డైరెక్టర్ వారి తరుపున

మెప్మా

వరకు:-

పథక సంచాలకులందరికీ, జి.వి.ఎం.సి. మరియు వి.ఎం.సి. పదాదికారులకు.

నకలు:-

a. శ్రీయుత సంచాలకులు, పురపాలక, పరిపాలన మరియు పట్టణాభివృద్ధి, అ.ప్ర.ప. గోరంట్ల, గుంటూరు.

b. శ్రీయుత పురపాలక, పరిపాలన మరియు పట్టణాభివృద్ధి, శాఖామాత్యులవారి ఓ.ఎస్.డి. వారికి తగు సమాచారం నిమ్మిత్తం, సచివాలయం, వెలగపూడి. అమరావతి.